LV Prasad Eye Institute

# కళ్లకుకూడా కాన్సర్ రావచ్చు!

**ఇది శిశువులు, పిల్లలు మరియు పెద్దవారిలో సంభవించవచ్చు**

*ఫిబ్రవరి 4 – ప్రపంచ కాన్సర్ దినం సందర్భంగా కంటి కాన్సర్ పట్ల అవగాహనను పెంచడం*

ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ఒక ప్రధాన కారణమయిన కాన్సర్ పట్ల అవగాహనను పెంచడానికి ఫిబ్రవరి 4 వ తేదీని 'ప్రపంచ కాన్సర్ దినం'గా పాటిస్తారు. కాన్సర్ (శరీరంలోని వివిధ భాగాలను ప్రభావితం చేసే) వ్యాధుల ఒక పెద్ద సముదాయం. ఇది సాధారణ కణాలు కాన్సర్ కణాలుగా మార్పుచెంది, గుణిస్తూ, వ్యాపిస్తుంది. ఫలితంగా కణితి అనబడే ఒక ముద్ద ఏర్పడుతుంది.

ప్రజలలో కంటి కాన్సర్ గురించిన అవగాహన తక్కువగా ఉన్నది – చాలా కొద్దిమందికి కళ్ళల్లో కూడా కాన్సర్ రావచ్చు అని తెలుసు. కంటి కాన్సర్ అనేది కంటిలో మరియు కంటి చుట్టూ ఉన్న టిష్యూలలో లేదా కనురెప్ప లేదా కంజంక్టివా (మన కళ్ళను రక్షించే పల్చటి-స్పష్టమైన పొర) వంటి కంటి బహిర్గత భాగాలలో ఏర్పడే అనేక రకాలైన కాన్సర్ లేదా కణుతులను వివరించే ఒక సాధారణ పదం. ఇది నవజాత శిశువులు, పిల్లలు మరియు పెద్దవారికి రావచ్చు.

"అన్ని తరహాల కాన్సరులలో, కంటి కాన్సర్ సంభావన తక్కువ అని అంచనా. కానీ, దీనివలన చూపు మరియు ప్రాణం పోవచ్చు. కణితిని త్వరితంగా గుర్తించగలిగితే, ఇది నయమవుతుంది. అవగాహనా వ్యాప్తి కంటి కాన్సర్ త్వరిత రోగనిర్ధారణ మరియు సముచిత చికిత్సలో సహాయకారి అవుతుంది, తద్వారా వ్యక్తి ప్రాణం మరియు జీవితాన్ని రక్షిస్తుంది.
కాన్సర్ ఉన్న రోగికి మేము చికిత్స చేసినప్పుడల్లా, మేము సాధించాలనుకునే మూడు లక్ష్యాలు ఉన్నాయి – మొదటిది, ప్రాణాన్ని రక్షించడం; రెండవది, కన్నును రక్షించడం; మరియు మూడవది, రోగి చూపును రక్షించడం. గణనీయ శాతం రోగులలో ప్రాణాన్ని కాపాడటానికి మా అత్యుత్తమ ప్రయత్నాలు ఉన్నప్పటికీ, కంటి తొలగింపు శస్త్రచికిత్స అవసరం. సాధారణంగా, రోగి మావద్దకు తీవ్రమైన స్థితిలో వస్తారు. త్వరితంగా నిర్ధారించి, సముచితంగా చికిత్స చేయకపోతే, కంటి కాన్సర్ ఒక కంటినుంచి రెండవ కంటికి లేదా ఇతర శరీర భాగాలకుకూడా వ్యాపించగలదు," అన్నారు **డా స్వాతి కలికి**, అధిపతి, ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

"కొన్ని కంటి కాన్సర్లు ధూమపానం, వైరస్ ఇన్ఫెక్షన్ మరియు అల్ట్రావయొలెట్ కాంతికి అతిగా బహిర్గతమవడానికి సంబంధించినవి కావచ్చు. అవి ఆహార అలవాట్ల సంబంధించినవి కావు. కొన్ని కాన్సర్లు బాధిత కుటుంబ సభ్యులనుంచి సంక్రమించవచ్చు. ప్రమాదమున్నవారు కంటి కాన్సర్ నిపుణునివద్ద కంటిపరీక్ష చేయించుకోవాలి. చాలా కంటి

కాన్సరులను నివారించలేకపోయినప్పటికీ, వ్యాధిని త్వరితంగా గుర్తించగలిగి, తగినవిధంగా చికిత్స ఇవ్వగలగడానికి కంటి కాన్సర్ కుటుంబ చరిత్ర ఉన్న వ్యక్తులు క్రమబద్ధంగా కంటిపరీక్ష చేయించుకోవడం ముఖ్యం. కంటి కాన్సర్ కుటుంబ చరిత్ర ఏదీలేనివారు కాంతిరెప్పలు లేదా కంటి ఉపరితలంపై ఏదైనా వాపు/కంతి (గడ్డ) ఉన్నట్లు గమనిస్తే లేదా కళ్ళు ముందుకు పొడుచుకుని వచ్చినట్లు లేదా చూపు తగ్గినట్లు అనిపిస్తే, ఆలస్యం చేయకుండా కంటిపరీక్ష చేయించుకోవాలి," అనికూడా అంటున్నారు డా కలికి.

**వివిధరకాల కంటి కాన్సర్:**

- కనురెప్ప కణుతులు – కనురెప్పలు లేదా కనుబొమ్మ ప్రాంతంలో వచ్చినవి
- కంజంక్టివల్ కణుతులు – కంటి ఉపరితలం పైన వచ్చినవి
- కార్నియల్ కణుతులు – కంటి ముందు ఉపరితలం పైన వచ్చినవి
- ఆర్బిటల్ కణుతులు – కంటి వెనుక వచ్చి, కంటిని ముందుకు తోస్తుంది.
- ఇంట్రాఆక్యులర్ కణుతులు – ఐరిస్, రెటీనా, ఆప్టిక్ డిస్క్ మొదలైన కంటి లోపలి ప్రాంతంలో వచ్చినవి

**లక్షణాలు:**

- కన్ను ఉబ్బడం
- వాచిన కనురెప్పలు లేదా కనురెప్పలో పరిమాణం పెరుగుతున్న ఒక కంతి
- రెండు కళ్ల పరిమాణంలో వ్యత్యాసం
- కంటిలో తెల్లని ప్రతిబింబం
- కంటిలో పరిమాణం పెరుగుతున్న నల్లని మచ్చ ఏర్పడటం
- మెల్లకన్ను
- ఎర్రబడటం లేదా నొప్పి
- అస్పష్టమైన చూపు లేదా పాక్షికంగా లేదా పూర్తిగా చూపు కోల్పోవడం

ఈ లక్షణాలు కేవలం కంటి కాన్సర్ లక్షణం మాత్రమే కాదు, ఇతర చిన్న లేదా పెద్ద కంటి సమస్యల కారణంగాకూడా రావచ్చు. కానీ, ఈ లక్షణాలు మీరు గమనించిన వెంటనే ఒక డాక్టరుచేత మీ కళ్ళను పరీక్ష చేయించుకోవడం మరియు సకాలంలో చికిత్స మరియు సంరక్షణ పొందడం చాలా ముఖ్యం. ఇతరత్రా ఒక ఇన్ఫెక్షనుగా తోసిపుచ్చే ఈ లక్షణాలగురించి అవగాహన ఉండటం చాలా ముఖ్యం.

**చికిత్స**

కాన్సర్ చికిత్స రోగి ఏ దశలో వచ్చారనేదానిపై ఆధారపడుతుంది. వివిధ తరహాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. చిన్న కణుతులకు వైద్య చికిత్స లేదా లేజర్ సరిపోతుంది. పెద్ద కణుతులకు శస్త్రచికిత్స అవసరం కావచ్చు, శక్తివంతమైన కణుతులకు కెమోథెరపీ మరియు కొన్నిసార్లు రేడియోథెరపీతో సహా కంటిని మరియు కణితిని తొలగించడం అవసరం.

*గత పదేళ్లుగా, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ తన వ్యవస్థ అంతటిలోని కేంద్రాలలో వివిధ తరహాల కంటి కాన్సర్ సంబంధించిన 25,000 కేసులకు చికిత్స చేసింది. ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్ అనేది ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో కంటి కాన్సరుకు ఒక ప్రత్యేక సదుపాయం. ఇది పిల్లలు మరియు పెద్దలలో కంటి కాన్సర్ నిర్వహణకు సమగ్ర మరియు ఆధునిక చికిత్సను అందిస్తున్నది. బృందం పరిశోధన, విద్య, శిక్షణ, మరియు నేత్ర సంరక్షణా నిపుణుల సామర్థ్య అభివృద్ధిలో కూడా చురుకుగా నిమగ్నమై ఉన్నది.*